# ఘనా మాతగా దర్శనమిచ్చిన శ్రీ భద్రకాళీ అమ్మవారు

పన్నెండవ రోజుకు చేరుకున్న శాకంబరీ నవరాత్ర మహోత్సవాలు



8 లో


# సూర్య

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం । 18 । జూలై । 2024 । పేజీలు : 10






# అన్నదాతల్లో ఆనందం

నేడు రైతు వేదికల్లో సంబరాలు

సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగం, ప్రత్యేక ప్రసారం

రుణ మాఫీకి విధి విధానాలు ఖరారు చేసిన ప్రభుత్వం

రేషన్ కార్డుతో సంబంధం లేదన్న ముఖ్యమంత్రి

పాస్‌బుక్ ఆధారంగానే రుణమాఫీ


నిబంధలు లేకుండా అమలు చేయాలంటున్న రైతు సంఘాలు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్ జూలై 17: రైతు రుణ మాఫీకి అడుగులు పడ్డాయి అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామి మేరకు పంట రుణ మాఫీ పై రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ మేరకు నేడు (గురువారం ) రైతు వేదికల్లో సంబరాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అంతేకాకుండా రుణమాఫీపై లబ్దిదారుల ఎంపిక పై బ్యాంకర్ల నుంచి జాబితా ను కోరింది. తాము నిర్ధేశించిన ఫార్మాట్ లో రూ. 2 లక్షల వరకు పంట రుణాలున్న రైతుల జాబితాను అందించాలని బ్యాంకర్లను ప్రభుత్వం అదేశిం చినట్లు తెలుస్తోంది. దీంతో రుణ మాఫీ కోసం ఎదురు చూస్తున్న రైతుల్లో ఆశలు చిగురిం చాయి. ఆగస్టు 15 వరకు రూ. 2లక్షల పంట రుణాలను పూర్తి స్థాయిలో అమలు చేసి తీరుతామని మిగతా 2లో..

# కోట గుళ్ళలో ఘనంగా తొలి ఏకాదశి పూజలు

భారీగా తరలివచ్చిన భక్తులు

స్వామివారికి పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ



2 లో



3 లో

# ఐలోని మల్లన్న దేవస్థానములో ఘనంగా తొలిఏకాదశి పండుగ

శాకంబరి రూప అలంకరణలో భ్రమరాంబ దేవి అమ్మవారు

# అమ్మవార్ల అశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఉండాలి

రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోవాలి

అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

బోనమెత్తిన మంత్రి కొండా సురేఖ , మేయర్ గుండు సుధారాణి



2 లో

# అన్నదాతల్లో ఆనందం

మొదటి పేజీ తరువాయి..

ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకు ముందు చెప్పిన విధం గా రేషన్ కార్డుతో సంబంధం లేకుండా పాస్బుక్ ఆధారంగానే రుణమాఫీ చే యనున్నట్లు సీఎం ప్రకటించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రభుత్వ ఆదేశాల మేరకు బ్యాంకర్లు పూర్తి స్థాయిలో కసరత్తు చేసి జాబితాను ప్రభుత్వానికి అందించాల్సి ఉన్నందున రెండు వారాల సమయం పట్టే అవకాశం ఉందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభత్వం ప్రకటించిన మార్గ దర్శకాల్లో కొంత గందగోళం నెలకొంది. పీఎం కిసాన్ పథకానికి లింక్ పెట్టే అవకాశం ఉన్నందున రుణమాఫీ అర్హుల్లో సగానికి సగం తగ్గే అవకాశం ఉందని రైతు, ప్రజా సంఘాలు, వామ పక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అయితే ఎన్నికల ముందు చెప్పిన విధంగా నిబంధనలు లేకుండా ప్రతి రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలని రైతు సంఘాలు, వామపక్షాల నాయ కులు కోరుతున్నారు.

### నేడు రైతు వేదికల్లో సంబరాలు...

నేడురూ. లక్ష లోపు రుణాలను ప్రభుత్వం మాఫీ చేయనుంది.ఈ సందర్భంగా రైతు వేదికల్లో సంబరాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. రైతు వేదికల్లో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగం ప్రత్యేక్ష ప్రసారం ఉంటుంది. ఆయన కొందరు రైతులతో మాట్లాడే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. దీనికనుగుణంగా రైతు వేదికల్లో ఏర్పాట్లు చేస్తున్నారు. కార్యక్రమానికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులు హాజరు కానున్నారు.

### విధి విధానాలు ఖరారు చేసిన ప్రభుత్వం...

భూమికి ఉన్న ప్రతి కుటుంబానికి రూ. 2లక్షల వరకు రుణమాఫీ వర్తిస్తుంది. స్వల్ప కాలిక పంట రుణాలకు మాత్రమే మాఫీ వర్తించనుంది. షెడ్యూల్ వాణిజ్య , ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు , జిల్లా సహకార బ్యాంకులు



వాటి బ్రాంచీల నుంచి తీసుకున్న రైతులకే రుణమాఫీ అవుతుంది. కటాఫ్ తేది నాటికి బకాయి ఉన్న అసలు, వడ్డీ, మొత్తం ఈ పథకానికి అర్హత ఉంటుంది. కుటుంబలో ఇంటి యాజమాని, జీవిత భాగస్వామి , పిల్లలను పరిగణనలోకి తీసుకుంటారు. ఈ పథకం అమలు కోసం ప్రతి బ్యాంకులో ఒకరిని నోడల్ అధికారిగా నియమి స్తారు. ఆ నోడల్ అధికారులు తమ బ్యాంకు పంట రుణాల డేటాపై డిజటల్ సంతకం చేయాలి. అర్హత గల రుణమాఫీ మొత్తాన్ని నేరుగా లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో డీబీటి పద్ధతిలో జమ చేస్తారు. టాక్స్ విష యంలో రుణమాఫీ మొత్తాన్ని డిసిసిబి బ్యాంకు బ్రాంచికి విడుదల చేస్తారు. ఆ బ్యాంకు వారు రుణ మాఫీ మొత్తాన్ని బ్రాంచ్‌లో ఉన్న రైతుల ఖాతాలో జమ చేస్తారు. రైతు కుటుంబానికి రూ. 2లక్షల పైగా రుణం ఉంటే రైతులు ఆదనంగా ఉన్న రుణాన్ని బ్యాంకుల్లో చెల్లించాలి. ఆ తరువాత రూ. 2 లక్షల మొత్తాన్ని రైతుల రుణాల ఖాతాల్లో జమ చేస్తారు.

## అమ్మవార్ల అశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఉండాలి



వరంగల్ టౌన్, జూలై 17, మేజర్ న్యూస్: అమ్మ వార్ల అశీస్సులు రాష్ట్ర ప్రజల పై ఉండాలని, రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోవాలని అటవీ, పర్యావరణ , దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అమ్మ వార్లను ప్రార్థించారు. బుధవారం తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా ఉర్సు, కరీమాబాద్, కాశీబుగ్గలలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి లు





పాల్గొన్నారు. బోనాల ఉత్సవాల్లో పాల్గొనేందుకు ఈ ప్రాంతానికి చేరుకున్న మంత్రి సురేఖకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలు జై కొండా నినాదాలతో హోరెత్తించారు. మహిళలు, అభిమానులు మంత్రితో సెల్ఫీలు దిగుతూ ఆనం దాన్ని వ్యక్తం చేశారు. మంత్రి సురేఖ ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. మంత్రి సురేఖ , మేయర్ గుండు సుధారాణి బోనమెత్తి మొక్కులు సమర్పించుకున్నారు.



## కోట గుళ్ళలో ఘనంగా తొలి ఏకాదశి పూజలు



గణపురం జులై 17 మేజర్ న్యూస్ సూర్య:మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో తొలి ఏకాదశి పర్వదినా న్ని పురస్కరించుకొని బుధవారం ఘనంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం 6 గంటల నుండి స్వామివారికి రుద్రాభిషేకం, గణపతి, నందీశ్వర పూజ అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. తొలి ఏకాదశి పర్వదినం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## అమ్మమాట అంగన్‌వాడీ బాట



పరకాల, జూలై 17, మేజర్ న్యూస్ : అమ్మ మాట అంగన్ వాడీ బాట సిఎస్ఐ చర్చ్ ఎస్సీ కాలనీ అంగన్ వాడీ సెంటర్ల లో చిన్నారుల కు ఆట పాటలతో కూడిన విద్యను అందిస్తున్నట్లు ఐసిడిఎస్ సూపర్ వైజర్లు ఎం. హేమలత తెలిపారు. పరకాల పట్టణంలోని సిఎస్ఐ చర్చ్ ఎస్సీ కాలనీ ఈఎస్ఐ చర్చ్ రెండవ సెంటర్ లలో ఈనెల 15 నుండి 20 వరకు ఆరు రోజుల పాటు నిర్వహించనున్న అమ్మ మాట అంగన్ వాడీ బాట కార్యక్రమాన్ని సూపర్ వైజర్ ఎం. హేమలత ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సూపర్ వైజర్ ఎం. హేమలత గర్భిణీలకు, బాలింతలకు కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు మ డికొండ భాగ్య, ఎలిజ బేతు, మంజుల, నీలా, పిట్ట అరుణ, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.



# ఐలోని మల్లన్న దేవస్థానములో

# ఘనంగా తొలిఏకాదశి పండుగ

### శాకంబరి రూప అలంకరణలో భ్రమరాంబ దేవి అమ్మవారు

అయినవోలు మేజర్ న్యూస్ సూర్య జూలై (17 ): హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి భక్తులకు ఐలోని మల్లన్నగా దర్శనమిస్తున్న శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం నందు తొలి ఏకాదశి పండుగ పురస్కరించుకొని ఉ.5 గంటల నుండి 7 గంటల వరకు మహాగణపతి పూజ,మహాన్యాసక పూర్వక రుద్రాభిషేకం కార్యక్రమం జరిగినది. ఆకేరు వాగు నుండి కొత్త జలాలను అర్చకులు వేద పండితులు వేద మంత్రోచ్ఛరణతో తీసుకువచ్చి





మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేయడం జరిగినది. ఉ.7 గంటల నుండి 12 వరకు వరకు వివిధ గ్రామాల నుండి భక్తులు బిందెలతో నీరు తెచ్చి లింగానికి అభిషేకం చేశారు. భ్రమరాంబ అమ్మవారు. ఉ.7గం నుండి శాకాంబరీ అలంకరణలో(వివిధ కూరగాయలతో అలంకరణ) దర్శనమిచారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు దంపతులు, తోపాటు వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు శ్రీ మల్లికార్జున స్వామి వారిని భ్రమరాంబ దేవి అమ్మ వార్లను దర్శించుకొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు, ఉప ప్రధాన అర్చకులు



పాతర్లపాటి రవీందర్,ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్ ఐనవోలు మధుకర్ శర్మ, వేద పారాయణ గట్టు పురుషోత్తం శర్మ, విక్రాంత్ వినాయక్ జోషి, అర్చక సిబ్బంది ఆలయ సిబ్బంది పెద్ద మొత్తంలో భక్తులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు



### పలు ఆలయాల్లో తొలి ఏకాదశి సందడి



గీసుగొండ జులై 17 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని శివాలయం, వేణుగోపాల స్వామి ఆలయంలో తొలి ఏకాదాశి పండుగ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పరకాల అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి, సాంబరెడ్డి, తాటికొండ నరేందర్,సంజీవ రెడ్డి,బండారి నరేందర్,ముల్క సత్యం ,ఆలయ అర్చకులు శ్రీనివాస్,భక్తులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే చల్లా పరామర్శ



పరకాల రూరల్ జూలై 17 మేజర్ న్యూస్: నడికూడ మండలం రాయపర్తి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన మారం కనిక రెడ్డి కుటుంబసభ్యులను బుధవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు చందు. ప్రధాన కార్యదర్శి గణపతిరెడ్డి. సీనియర్ నాయకులు నాగిరెడ్డి మరియు ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

# త్యాగానికి ప్రతీక మొహర్రం పండుగ

వేలేరు జూలై 17 సూర్య న్యూస్: మండల కేంద్రంలోని మల్లికుదుర్ల గ్రామంలో మొహరం పండగ నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా ఉండే ముస్లింలందరూ రంజాన్,బక్రీద్ తర్వాత జరుపుకునే పండగ మొహరం ( పీర్ల పండగ )ఒకటి. ఈ పవిత్రమైన పండుగను తెలుగు రాష్ట్రాల్లో పది రోజులపాటు జరుపుకుంటారు.ఈ సమయంలో ఇస్లాం మతంలోని ప్రవచనాలు మహ్మద్ ప్రవక్త బోధనలను వివరిస్తారు. పదో రోజున పీర్ల దేవులను ఊరేగిస్తారు. అంతకుముందు రాత్రి అగ్నిగుండంలో దూకడం, అగ్గిలో నడవడం వంటివి చేస్తారు. హజరత్ ఇమాం హుసేన్ ను స్మరించుకుంటూ పంజా ( పీర్ల దేవుళ్లను ప్రతిమ)లను ఊరేగించి తమ సంతాపం ప్రకటిస్తారు. మహమ్మద్ ప్రవక్త అధర్మాన్ని,అన్యాయాన్ని వ్యతిరేకించి ధర్మం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ప్రశాంతంగా జీవనంకొనసాగించాలని ఆకాంక్షించారు. పీర్ల పండుగను కులాల కతీతంగా జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ సుకుర్. యాకుబ్,సర్వర్, జాంగిర్, చాంద్ పాషా, రజాక్, అంజాద్, సలీం, అభిబ్, తదితరులు పాల్గొన్నారు.



# నర్సింగాపూర్‌లో బీరన్న బోనాల పండుగ

### భక్తి శ్రద్ధలతో పూజలు

తాడ్వాయి జులై 17మేజర్ న్యూస్ సూర్య; మండల కేంద్రంలోని నర్సింగాపూర్ గ్రామములో యాదవులు బుధవారం తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకొని బీరన్న బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రామములోని యాదవులు ఉదయమే పిల్లాపాపలతో కుటుంబ సభ్యులు వయోభేదం లేకుండా తలంటూ స్నానాలు ఆచరించి ఇష్టదైవాలను పూజించిన అనంతరం సమీపంలోని బీరన్న గుడికి డోలు వాయిద్యాలు బోనాలతో వెళ్లారు. బీరన్న విగ్రహానికి పసుపు, కుంకుమలతో అలంకరించి కొబ్బరికాయలు అగరవత్తులతో మహిళలు పూజలు నిర్వహించారు. బీరన్నకు నైవేద్యం బోనాలు సమర్పించిన అనంతరం యాటపోతులను కోడిపుంజులను బలి ఇచ్చారు. ఈ ఏడాది పాడిపంటలు సమృద్ధిగా పండాలని,పాడి పశు సంపద అభివృద్ధి చెందాలని, గ్రామస్తులందరూ ఆయురారోగ్యాలతో పిల్లాపాపలతో సుఖ సంతోషాలతో ఉండాలంటూ బీరన్న దేవుని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో యాదవ సంఘం కుల పెద్దలు మండల రాజయ్య యాదవ్,వడ్డల సూర్య చంద్ర యాదవ్, చింతల కోమురయ్యయాదవ్, పాక రాజేందర్ యాదవ్, చింతల దేవేందర్ యాదవ్,చింతల సంపత్ యాదవ్, తనుగుల రవియాదవ్



,ఒడ్డల దేవేందర్ యాదవ్ ,పాక మహేష్, ముస్కే లింగయ్య, కట్ల ప్రవీణ్,చింతల సురేష్, యాదవులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

### గూడూరు సీఐ బాబురావు ఎస్ఐ నగేష్

### వ్యాపారస్తులు డ్రైనేజ్ కాలువపై నిర్మించిన రేకుల షెడ్లు, నేమ్ బోర్డులు తొలగింపునకు కసరత్తు ప్రారంభం

### పలువురు దుకాణా యజమానులకు నోటీసులు జారీ

### జాతీయ రహదారిపై బారికేట్లు ఏర్పాటు



గూడూరు జూలై 17 మేజర్ న్యూస్ (సూర్య) : గూడూరులో రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని గూడూరు సీఐ బాబురావు అన్నారు బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ గూడూరు – మహబూబాబాద్, గూడూరు– నర్సంపేట 365 జాతీయ రహదారిపై పోలీసులు బారికేట్లను ఏర్పాటు చేశామని పలు దుకాణాల యజమానులకు నోటీసులు అందజేశామని రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని. జాతీయ రహదారికి ఇరువైపులా డ్రైనేజ్ కాలువలపై నిర్మించిన రేకుల షెడ్లు, నేమ్ బోర్డులను తొలగించాలని ఇప్పటికే పలు దుకాణాల యజమానులకు చెప్పడంతోపాటు నోటీసులు కూడా జారీ చేశామని . నిబంధనలు పాటించని దుకాణాల యజమానులపై చర్యలు తీసుకోవడం తప్పదన్నారు. రద్దీగా ఉండే ప్రాంతాలను గుర్తించి బారికేట్లను కూడా ఏర్పాటు చేశామని జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న నేపథ్యంలో ముందస్తుగా ఈ చర్యలు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలకు తావివ్వకుండా, రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ సురక్షిత ప్రయాణం జరిగేందుకు గూడూరు ప్రజలు సహకరించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు




## వెంకటాపురం మండలంలో ప్రారంభమైన మొహర్రం ఉత్సవాలు



వెంకటాపురం నూగూరు జులై 17 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో కుల మతాలకతీతంగా మొహరం పండుగ ఉత్సవాలను జరుపుకుంటారు. అయితే పండుగ వేడుకలలో ఊరేగించే పీరీలను ఆయా గ్రామాల్లో సిద్ధం చేశారు. వారం రోజులపాటు గ్రామాలలో పండుగ వేడుకలను జరుపుకోవడం అనవాయతీ. ఆదివారం నుండి మంగళవారం వరకు రాత్రులలో పీర్ల ఊరేగింపు ఉంటుంది. బుధవారం మళీదల పేరుతో బోనాలు వేస్తారు. గురువారం రోజంతా పీర్ల ఊరేగింపు ఉంటుంది. భారీ సంఖ్యలో ఆయా గ్రామాల్లో ప్రజలు ఉత్సవాలు పాల్గొంటారు.

## జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం



వెంకటాపురం నూగూరు జులై 17 సూర్య మేజర్ న్యూస్: జన్మదిన సందర్భంగా చేయూత ఫౌండేషన్ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్ ఉపా. ధ్యక్షుడు చిడెం సాయి తేజ పెరకవీధి యూత్ రక్తదాన శిబిరంలో రక్తదానం చేయడం జరిగింది ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఉపాధ్యక్షుడు చిడెం సాయి తేజ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా భద్రాచలం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారికి 20 యూనిట్ల రక్తంనీ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వెంకటాపురం వైస్ ఎంపీపీ మరియు కాంగ్రెస్ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ పాల్గొని రక్త దానం చేసిన వారందరికీ సర్టిఫికెట్లు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. .ఈ కార్యక్రమంలో రావుల నాని గుండమల్ల మధు రాచకొండ రాము శ్రీనాథ్ చిట్టెం టాకయ్య చిడెం ముత్తయ్య సొసైటి మెంబర్ బత్తుల రేణుకా మాజీ సర్పంచ్ దేవరకొండ ధనలక్ష్మి పల్నాటి ప్రవీణ్ చిట్టెం సాయి రాచకొండ రాము కొప్పుల వినోద్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## నాన్ జాయినింగ్ పోస్టులకు వెంటనే ప్రమోషన్స్ చేపట్టాలి

### పెండింగ్ లో ఉన్న డీఎలను చెల్లించాలి

### స్టేట్ టీచర్స్ యూనియన్ ములుగు జిల్లా



ములుగు, సూర్యప్రతినిధి జులై 17 (మేజర్ న్యూస్): పెండింగ్ లో ఉన్న 5 డిఎలను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని ఎస్ టి యు ములుగు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శిరుప సతీష్ కుమార్ మధుసూదన్ ఒక ప్రకటన లో ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు 5 డిఎలు పెండింగ్ లో ఉన్నాయి అని, కానీ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అవుతున్న ఒక్క డిఎ కూడా ప్రకటించకపోవడం చాలా విచారకరం అన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న డిఎ లను ప్రకటించాలని, అదే విదంగా రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతులకు సంబంధించి నాన్ జాయినింగ్ పోస్టులకు వెంటనే ప్రత్యక్ష పద్దతిలో ప్రమోషన్ ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వంను కోరారు. పే రివిజన్ కమిషన్ నుండి వెంటనే నివేదికను తెప్పించుకొని ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలతో చర్చించి పిఆర్సి ప్రకటించి రాష్ట్రంలోని ఉపాధ్యాయ ఉద్యోగులకు జూలై 2023 నుండి ఆర్థిక లాభం చేకూరి విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## వీడ్కోలు సమావేశాలపై ఆంక్షలు సరికాదు

### సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను బండిపై ఊరేగింపు చేసిన విద్యార్థులు

### అధ్యక్షులు అచ్చ సుదర్శన్



పరకాల రూరల్ జూలై 17 మేజర్ న్యూస్: డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ పాఠశాల నుండి బదిలీపై వెళ్లినప్పుడు వీడ్కోలు సమావేశ అనంతరం విద్యార్థులందరూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్న బండిపై కూర్చోబెట్టి ఊరేగింపుగా స్టేషన్ వరకు తీసుకెళ్లిన ఉపాధ్యాయుల, విద్యార్థుల సంస్కృతి మనది. ఉపాధ్యా యుల వీడ్కోలు సమావేశం అనేది అనాదిగా తరతరా లుగా వస్తున్న సంప్రదాయం. ఏ స్కూల్ లో అయితే ఉ పాధ్యాయులు ట్రాన్స్ఫర్ కావడం జరుగుతే వాళ్లకు అనుకూ లమైన ఒకరోజు డిసైడ్ చేసుకొని ట్రాన్స్ఫర్ అయినటువంటి ఉపాధ్యాయులను పిలిపించుకొని విద్యార్థుల మధ్య గ్రామస్తుల మధ్య సత్కారం చేసి పంపడం ఆనవాయితీగా వస్తుందనీ నడికూడ మండల శాఖ పి ఆర్ టి యు అధ్యక్షులు అచ్చ సుదర్శన్ అన్నారు.కానీ ఇక్కడ ప్రైవేట్ స్కూల్లో మాదిరి ఎక్కడో పోయి ఫేర్వెల్ చేసుకునే వీలుండదు. ప్రైవేట్ పాఠశాలల మాదిరిగా ఫేర్వెల్ అనేది డీజేలు పెట్టి , డాన్సులు చేసేది కాదు కదా!!ఎంతో కాలంగా ఒక పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీ, పదోన్నతి, పదవీ విరమణ పొందుతున్న సందర్భంలో వారి సేవలకు గుర్తింపుగా చేపట్టే వీడ్కోలు సమావేశాలపై విద్యాశాఖ అధికా రులు ఆంక్షలు విధించడం సరికాదని అచ్చ సుదర్శన్ అన్నారు. విద్యార్థు లకు, టీచర్లకు మధ్య ఉండే అనుబం.దం, ఆప్యాయతలకు ప్రతీకగా సమావేశం చేపట్టడాన్ని, పిల్లల, తోటి టీచర్ల భావవ్యక్తీకరణకు ఆటంకం కల్గించడం సరి కాదన్నారు. సంగారెడ్డి జిల్లా డీఈవో గారు ఇచ్చిన ఉత్తర్వులను ఉత్త ర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరారు.

## రుణమాఫీతో అన్నదాత ఇంట సంబరాలు

### జిల్లా కిసాన్ సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు, ములుగు నియోజకవర్గ కోఆర్డినేటర్ గొల్లపల్లి



ములుగు, సూర్యప్రతినిధి జులై 17 (మేజర్ న్యూస్) : ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తూ రైతు రుణమాఫీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం హర్షనీయమని, రుణమాఫీతో అన్నదాతల ఇంట్లో సంబరాలు నెలకొంటాయని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు, ములుగు నియోజకవర్గ కోఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్ గౌడ్ అన్నారు. బుధవారం సూర్య ప్రతినిధితో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పంట రుణమాఫీ డబ్బులు గురువారం నుండి రైతు ఖాతాల్లో జమ చేస్తున్న శుభ సందర్భముగా ప్రతి మండల కేంద్రంలో కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు రైతులతో కలిసి సంబరాలు జరుపుకోవాలని కోరారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒకేసారి రుణమాఫీ చేసిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి కి దక్కగా అదే ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం లోని రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న ప్రతిపక్షాలు మాత్రం విమర్శలు చేస్తూ కేవలం వారి ఉనికిని చాటుకోవడానికి ప్రయత్నిస్తున్నాయని ఎద్దేవా చేశారు. రైతులను రాజులను చేయడమే కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఉద్దేశమని, అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతున్న అన్నదాతలను ఆదుకునేందుకు రైతు రుణమాఫీ దోవదపడుతుందని అన్నారు. మంత్రి సీతక్క, జిల్లా పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సారధ్యంలో ములుగు జిల్లా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున రుణమాఫీ సంబరాల్లో పాలుపంచుకోవాలని రుణమాఫీ అయిన రైతులను ఈ వేడుకలలో భాగస్వామ్యులను చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షునిగా సింగపురం రాజయ్య



స్టేషన్ ఘనపూర్, జులై17,మేజర్ న్యూస్(సూర్య): స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ మండలాధ్యక్షునిగా డివిజన్ కేంద్రానికి చెందిన సింగపురం రాజయ్య నియమితులయ్యారు .ఈ సందర్భంగా బుధవారం రాజయ్య మాట్లాడుతూ పార్టీ తన మీద నమ్మకంతో తనకు ఈఅవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేయబోయే పథకాలను అలాగే ఆరు గ్యారంటీలను గ్రామ గ్రామాన దళితుల్లోకి తీసుకెళ్లి వారికి అందేలా సహకరిస్తానన్నారు. పార్టీ బలోపేతానికి క్షేత్ర స్థాయిలో కృషి చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. తనమీద నమ్మకంతో తనకు ఈ బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్,టిపిసిసి ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిరకు, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరికి అదేవిధంగా సహకరించిన రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు నగరగిరి ప్రీతం, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నల్లా శ్రీరామ్ లకు రాజయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.

# కేంద్ర మంత్రులను కలిసిన యాప సీతయ్య, సురేందర్

## త్వరలోనే మహబూబాబాద్ జిల్లాకు కేంద్ర మంత్రి బండి సంజయ్ రాక

గూడూరు జూలై 17 మేజర్ న్యూస్ (సూర్య): బుధవారం ఢిల్లీ పర్యటనలో ఉన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాప సీతయ్య పటేల్ కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ లను జిల్లా రాష్ట్ర బిజెపి నాయకులు యాప సీతయ్య మేరే డి సురేందర్ లు మర్యాదపూర్వకంగా కలవడం కలిసి ఈ వారితో మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి సమస్యలపై చర్చించ డం





జరిగిందని మానుకోట జిల్లా కేంద్రంలో ఉన్న కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ఉన్న సమస్యలు సొంత భవన నిర్మాణం గురించి ప్రధానంగా చర్చించడం జరిగిందని అదేవిధంగా మానుకోటలో వందే భారత్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ హోల్టింగ్ జిల్లాలో ఉన్న పర్యాటక కేంద్రాలు అభివృద్ధి విధులు కేటాయించాలని మానుకోట జిల్లా కేంద్రం నుండి వెళ్ళు హైదరాబాద్ భద్రాచలం హైవే పనులను త్వరగా ప్రారంభించాలని వారి దృష్టికి తేగా వారు సానుకూలంగా స్పందించి కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ త్వరలోనే మానుకోట జిల్లా పర్యటనకు వస్తానని హామీఇచ్చారని బిజెపి జిల్లా నాయకులు మే రెడ్డి సురేందర్ అన్నారు వారితో జిల్లా కిరణ్ కుమార్, చందు, మోహన్, శ్రీనివాసన్ శర్మ, భీష్మ వర్మ కేంద్ర మంత్రులను కలిసారని ఆయన అన్నారు.



## గూడూరులో ఘనంగా బీరన్న బోనాల పండుగ వేడుకలు



గూడూరు జూలై 17 మేజర్ న్యూస్ (సూర్య ): ప్రతి సంవత్సరం కురుమ ల కుల ఇలవేల్పు అయిన బీరన్న కామరాతి అక్క మహంకాళి దేవతామూర్తులకు తొలి ఏకాదశి పర్వదినం రోజున బోనాలను సమర్పించడం జరుగుతుంది బుధవారం మండలంలోని పొనుగోడు గాజుల గట్టు బొల్లెపల్లి నాయక పెల్లి గూడూరు గ్రామాలలో కురుమ సంఘం కులస్తులు బోనాల పండుగను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు మండల కేంద్రంలోని గొల్లగూడెం గ్రామంలో బీరన్న బోనాల సందర్భంగా బీరన్న ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు సాయంత్రం వేళ మహిళలు బోనాలను తలపై పెట్టుకుని డప్పు చప్పులతో కళాకారులతో విన్యాసాలు చేస్తూ ఊరేగింపుగా బయలుదేరి ఆలయానికి చేరుకున్నారు కుల పెద్దలు ఆలయంలోని బీరన్న కామరాతి అక్క మహంకాళి అమ్మవార్లకు అభిషేకాలు చెసి అలంకరించారు అనంతరం నైవేద్యం సమర్పించారు పోతరాజులకు రాటపోతులను బలి చేశారు ఈ సందర్భంగా కుల పెద్దలు మండల కొమురయ్య మంగ చీరాల మండల ఉపేందర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము తొలి ఏకాదశి రోజున మా కుల దైవమైన వీరన్న కు బోనాలు సమర్పించడం ఆనవాదిగా వస్తుందని ఇలా చేయడం వల్ల పాడి పశుసంపద పిల్లాపాపలు చల్లంగా ఉండి పంటలు సమృద్ధిగా పండుతాయని మా నమ్మకమని వారన్నారు ఈ కార్యక్రమంలో కుండె కిషన్ కోరే పాపయ్య మండల శ్రీనివాస్ కోరేఅనిల్ మండల వెంకటేశ్వర్లు దయ్యాల ఉపేందర్ దూడే మల్లయ్య మండల కుమారస్వామి సుధాకర్ మండల మల్లేష్ మండల రామచంద్రయ్య మంగ కొమురయ్య దూదే ఐలయ్య మంగ బీరయ్య కోరే కుమారస్వామి కోరే కొమురయ్య పాల్గొన్నారు

## ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు



కాటారం, జులై 17, మేజర్ సూర్య న్యూస్: మండలంలోని 24 గ్రామపంచాయతీలలో అన్ని వర్గాల ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి పర్వదినం వేడుకలు జరుపుకున్నారు. తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకొని పుణ్య స్థానాల కోసం వచ్చిన భక్తులతో దామరకుంట గోదావరి తీరం కిక్కిరిసిపోయింది. పుణ్య స్నానాల అనంతరం మహిళలు మర్రిచెట్టు కింద వెలిసిన అన్నపూర్ణ దేవి, విశ్వేశ్వరు లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### దామరకుంటలో తృటిలో తప్పిన పెను ప్రమాదం

మండలంలోని దామరకుంట గ్రామం లో తొలి ఏకాదశి సందర్భంగా గోదావరి స్నానానికి వెళ్లి తిరిగి వస్తుండగా సుమారు 15 మంది ఉన్న ట్రాక్టర్ ఒక్కసారి బూరదల కూరుకుపోయింది. దీంతో ట్రాక్టర్ల ప్రయాణిస్తున్న భక్తులకు త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గంగ స్నానానికి వెళ్లడానికి సరైన రోడ్డు సౌకర్యం లేక ఈ ప్రమాదం జరిగిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి బాసాని రవి మాట్లాడుతూ ప్రతి తొలి ఏకాదశి నాడు దామరకుంట గ్రామంలోని గోదావరి తీర ప్రాంతంలో పెద్ద ఎత్తున జాతర జరుగుతుందని, ప్రజాప్రతినిధుల కాలం పూర్తి అవడంతో ఈసారి అధికారులు జాతరలో కనీస సదుపాయాలు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. రోడ్డు మరమ్మత్తులను తూతూ మంత్రంగా పనులు చేపట్టారని, రోడ్డు పనుల విషయంపై గ్రామ కార్యదర్శి ఫోన్ చేసిన కనీసం స్పందించడం లేదని తెలిపారు. భక్తుల అవసరార్థం గ్రామం నుండి అన్నపూర్ణ దేవాలయం వరకు సిసి రోడ్డు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు.





## కుల మతాల కతీతంగా మొహర్రం పండుగ

### పరకాలలో షర్బత్ పంపిణీ చేసిన ముస్లీం సోదరులు

పరకాల, జూలై 17, మేజర్ న్యూస్: కల మతాల కతీతంగా మొహర్రం పండుగ అని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధికార ప్రతినిధి మహ్మద్ మక్సూత్ అలీ, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి ఖాజీలు అన్నారు. బుధవారం మొహర్రం ను పురస్కరించుకొని పరకాల ఈద్గా మసీద్ ఎదుట మొహ ర్రం పండుగను పురస్కరించుకొని పాల షర్బత్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్ర మంలో మసీద్ కమిటీ మాజీ అధ్యక్షులు జిలాలొద్దీన్, పట్టణ మైనార్టి సెల్ అధ్యక్షులు ఎండి బియాబా ని, ఇమమొద్దిన్, రబ్బాని , జమాల్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మొహర్రం వేడుకలు



చెన్నారావుపేట జులై 17 (సూర్య మేజర్ న్యూస్): మొహర్రం వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. చెన్నారావుపేట, లింగాపురం, భోజేర్వు తదితర గ్రామాలలో మొహర్రం వేడుకలను హిందూ, ముస్లింలు ఐక్యమత్యంగా జరుపుకున్నారు. త్యాగానికి ప్రతీక అయిన మొహర్రం పండుగను పురస్కరించుకొని పీరీల కొట్టాల ముందు ఉన్న అగ్నిగుండాల వద్ద మొదట పాలు పొంగించి పూజలు నిర్వహించారు.తర్వాత అగ్నిగుండాలను పూడ్చివేశారు. అనంతరం అగ్ని గుండాల వద్ద మొక్కలను నాటారు. తదనంతరం గొర్రెపోతులను బలిచ్చారు. హిందూ, ముస్లింలు అనే తేడా లేకుండా గ్రామస్తులంతా కలిసి మొహర్రం ఉత్సవాలను ప్రతి ఏడాది ఘనంగా జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, మాజీ సర్పంచ్ కుండె మల్లయ్య, మాజీ వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి, మాజీ జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, మాజీ మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ అబ్దుల్ గఫార్, మండల మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ అయ్యూం, జున్నుతుల మహేందర్ రెడ్డి, కంది మధు, చిరుతం సంపత్, మహమ్మద్ అంకూస్, మహమ్మద్ హాజీ పాషా, యాకుబ్ పాషా, సమీర్, అక్రమ్, బబ్లు, ఖుర్బాన్, రంజాన్, రఫీ, శివ, అనిల్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు షరతులు లేని రుణమాఫీ చెయ్యాలి



-కొర్రీలు పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దు

-ప్రభుత్వం వేసే కమిషన్లు కక్షసాధింపు చర్యలే

-సుప్రీం తీర్పు సిఎం రేవంత్ రెడ్డికి చెంప పెట్టు

-అంగన్వాడీలకు మేలు చేసింది కెసిఆర్

-మంత్రి సీతక్క వ్యాఖ్యలపై ఖండన

-రేవంత్ రెడ్డి రైతు కాదు

-రైతుల సాధక బాధకాలు సిఎంకు తెలియదని విమర్శ

-తొలిఏకాదశిన వీరభద్రుని ఆలయంలో ప్రత్యేక పూజలు

మాజీ మంత్రి ఎంఎల్‌సి సత్య రాథోడ్

కురవి జూలై 17, మేజర్ న్యూస్ (సూర్య): రైతులకు షరతులు లేని రుణమాఫీ చెయ్యాలని మాజీ మంత్రి ఎంఎల్‌సి సత్యవతి రాథోడ్ అన్నారు. బుధవారం కురవి మండల కేంద్రము లోని భద్రకాళీ సమేత శ్రీ వీరభద్ర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ రైతు రుణమాఫీ చేసే క్రమంలో కొర్రీలు పెట్టి రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని అన్నారు.కేసీఆర్ పై ఏదో ఒకటి ఆపాదించాలనే కుట్రకోణం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గర కనిపిస్తుందని అన్నారు.ప్రభుత్వం వేసే కమీషన్ లు కక్షసాధింపుల కోసమే., సుప్రీంకోర్టు తీర్పు రేవంత్ రెడ్డి కి చెంపపెట్టని అన్నారు.మంత్రి సీతక్క వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు .అంగన్వాడీలకు ప్రయోజనం చేకూర్చింది కేసీఆర్ అని అన్నారు.సంబరాలు చేసుకునే ముందు రైతులందరికీ సహాయం అందేలా చూడాలని సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు కాదు.., ఆయనకు రైతుల అవసరాలు, బాదలు తెలియవని ఎద్దేవా చేశారు.ముఖ్యమంత్రి, మంత్రులు రైతుబంధు ఇవ్వాలనే విషయాన్ని మరిచిపోయారని ఎప్పుడు జమచేస్తారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం రుణమాఫీ నయినా సక్రమంగా అందేలా చూడాలని హితవు పలికారు.అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే రైతులకు అన్యాయం చేయాలని చూస్తే బిఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని తీవ్రంగా మండిపడ్డారు.తొలి ఏకాదశి సందర్భంగా కురవి భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన సత్యవతి రాథోడ్



మాట్లాడుతూ ప్రజలు ఏడాది పొడుగునా ఉండే 24 ఏకాదశుల్లో, ఆషాఢ శుక్ల ఏకాదశి తొలి ఏకాదశిగా పరిగణిస్తారని,ఉపవాస దీక్షలతో భక్తి శ్రద్ధలతో ప్రజలు పండుగ జరుపుకుంటారని రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని రాష్ట్ర ప్రజలకు తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు.

### బిఆర్ఎస్ నాయకునికి పరామర్శ.

కురవి మండలకేంద్రానికి చెందిన భారాస నాయకులు బాదె నాగయ్య స్వల్పఅనారోగ్యంతో ఉండడంతో ఇంటికి వెళ్ళి మాజీ మంత్రి ఎమ్మెల్సీ శ్రీమతి సత్యవతి రాథోడ్ పరామర్శించారు.కార్యక్రమంలో కురవి మండల బి ఆర్ ఎస్ నాయకులు ఐలి నరహరి గౌడ్,గుండెబోయిన సూరయ్య, మాజీ సర్పంచ్ లు గుగులోత్ నెహ్రూనాయక్,బోడశ్రీను,వినోద్,భద్రు, కిషన్ నాయక్, కల్లెపు శ్రీను,మాజీ ఎంపీటీసీ అర్జున్,వీరన్న, నర్సింహులపేట మండల బి ఆర్ ఎస్ నాయకులు ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు



స్టేషన్ ఘనపూర్, జులై17,మేజర్ న్యూస్(సూర్య): ముదిరాజ్ ముద్దుబిడ్డ తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న జయంతి సందర్భంగా స్టేషన్ ఘనపూర్ మండలం శివుని పల్లి గ్రామంలో ముదిరాజ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు గోరంట్ల యాదగిరి ముదిరాజ్ అధ్యక్షతన సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవా రం జరిగిన ఈ కార్యక్రమంలో యాదగిరి మాట్లాడుతూ శాసన మండలి డిప్యూటీ ఛైర్మెన్,తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డా.బండా ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర స్థాయిలో సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఆనాడు పటేల్,పట్వారీల దోపిడికి ,దొరల గడీల పాలనను, వారి ఆరాచకాలను అడుగడుగునా అడ్డుకుంటూ దోపిడీ దారుల గోదాములను బద్ధలుకొట్టి ధాన్యాన్ని పేద ప్రజలకు పంచిన ధీరుడు సాయన్న ముదిరాజ్ అని కొనియాడారు. బహుజనులకు అండగా నిలిచి అమరుడైన ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగ నిలుస్తారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను, ప్రేరణను స్మరించుకుంటూ ముదిరాజ్ జాతి సమగ్రాభివృద్ధికి యువత పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ఉపాధ్యక్షులు పిట్టల అనిల్, ప్రధాన కార్యదర్శి శాగ సురేష్, సహాయ కార్యదర్శి రేగుల రాకేష్, ప్రచార కార్యదర్శి పిట్టల రాకేష్, కోశాధికారి భూర్ల రాజశేఖర్, ఆర్గనైజర్లు నీల శివలింగం, పిట్టల రమేష్, సభ్యులు బూర్ల తిరుపతి, దారం నాగరాజు, రేగుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

ఊర చెరువు పరిధిలో పూర్తి ఆయకట్టు సాగు

రూ.178.66 లక్షలతో మరమ్మత్తు పనులు పూర్తి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

గణపురం జులై 17 మేజర్ న్యూస్ సూర్య: రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం మండలంలోని ధర్మరావుపేట శివారు ఊర చెరువు గండ్లు గూర్చివేసి పనులు పూర్తి చేయగా ఆ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ





సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఒకేరోజు భారీ వర్షం కురవడంతో ఊరి చెరువుకు పలుచోట్ల గండ్లు పడి నీరు పూర్తి స్థాయిలో బయటకు వెళ్లిందని చెరువు ఆయకట్టు పరిధిలో నాట్లు వేసుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు దీంతో ప్రభుత్వం స్పందించి రూ.178.66 లక్షలతో మరమ్మతు పనులు ప్రారంభించగా ప్రస్తుతం అవి పూర్తయ్యాయని ఈ వ్యవసాయ సీజన్ లో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పంటలు సాగు చేసుకోవచ్చని ఎమ్మెల్యే ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఐబీ ఈ ఈ వెంకటేశ్వర్లు డి ఈ ఈ బసవ ప్రసాద్ గౌడ్ ఏఈఈలు మహేందర్ రామారావు కాంట్రాక్టర్ సమ్మిరెడ్డి స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా బీరన్న బోనాలు

కాశిబుగ్గ, జులై 17 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ ఓ సిటీ లోని తొలి ఏకాదశి పండుగ పర్వదిన సందర్భంగా కురుమ కులస్తులచే బీరన్న బోనాల పండుగ ఘనంగా నిర్వహించి గౌబట్టి మేకపోతును బలిచ్చారు. ముఖ్య అతిథిగా దేవాదాయ శాఖ, మంత్రివర్యులు కొండాసురేఖ బోనం ఎత్తుకోవడం జరిగినది.కురుమ కులస్తులకు తొలి ఏకాదశి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య,కూడాచైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు గోపాల్ నవీన్ రాజ్,మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్,ఎర్రబెల్లి ప్రదీప్ రావు,ఆలయ అధ్యక్షులు కంచ సంపత్,19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణ లత భాస్కర్,చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి,కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, ఓ సిటీ అధ్యక్షులు సొల్లేటి శ్రీధర్ రెడ్డి,19 డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి రాజేష్, అంబి సాంబరాజు, మీసాల ప్రకాష్, ధూపం సంపత్, సముద్రాల పరమేశ్వర్, కంది రవీందర్ రెడ్డి, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, బీరన్న గుడి దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కురుమ కులస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# కోనో కార్పస్ చెట్లతో డేంజర్, ప్రాణాలకే ప్రమాదం

**మహబూబాబాద్ చుట్టుపక్కన దాదాపు కోనో కార్పస్ 200 చెట్లు నాటారు**

**ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు త్వరగా స్పందించాలని పలువురు కోరుతున్నారు**

మహబూబాబాద్ రూరల్, జూలై 17, మేజర్ న్యూస్(సూర్య):మొక్కలు నాటి అవి ఏపుగా పెంచడం ద్వారా పర్యావరణంలో విషవాయువులు తొలగిపోయి ప్రజలు ఆరోగ్యంగా జీవించేందుకు దోహదపడుతాయి. కాని మహబూబాబాద్ లో గత ప్రభుత్వం నాటిన మొక్కలు ప్రాణాంతకంగా మారాయి. ఇదేంటి కార్బన్ డై ఆక్సైడ్ను పీల్చుకుని మనిషికి జీవనాధారమైన ఆక్సీజన్ను వదిలే మొక్కలు ఇలా మారడమేమిటని అనుకుంటున్నారా..? అవును మీరు చదువుతున్నది నిజమే. ప్రాణవాయువును ఇవ్వాల్సిన చెట్లు





ప్రాణాంతక గాలులను విసర్జిస్తున్నాయి. గత ప్రభుత్వం లో చేపట్టిన హరిత హారంలో కంబ్రాటేసీ జాతికి చెందిన కోనో కార్పస్ అనే వందల మొక్కలను నాటింది. పార్కుల్లో, రోడ్ల మధ్యలో, ఇరువైపులా ఇలా ఎక్కడ పడితే అక్కడ నీడ, సుందరీకరణ కోసం నాటిన మొక్కలు నేడు ఏపుగా పెరిగి విషగాలులను వెదజల్లుతుండడం ఆందోళన కల్గిస్తోంది.

**శ్వాసకోశ వ్యాధులు..**



కోనోకార్పస్ మొక్క పుష్పాల నుంచి వెలువడే పుప్పొడి వల్ల అలర్జీ, శ్వాసకోశ, ఆస్తమా సమస్యలు వస్తున్నాయని శాస్త్రవేత్తల పరిశోధనలో తేలింది. వీటి వేర్లు భూమిలో లోతుగా పాతుకుపోవడం ద్వారా మధ్యలో అడ్డు వచ్చే కేబుళ్లు, ధ్వంసం చేస్తున్నాయని గుర్తించారు.ఈ మొక్కతో కీటకాలకు, పక్షులకు ఎలాంటి ఉపయోగం లేదు. వీటిపై పక్షులు గూళ్లు కట్టవు. పుప్పొడి పై సీతాకోక చిలుకలు సైతం వాలవు. ఏ జంతువు దీని ఆకులను తినవు. పర్యావరణ వ్యవస్థలో ఈ మొక్క తో ఎలాంటి ఉపయోగం లేకపోగా.. అనేక దుష్ప్రభావాలను మాత్రం కలుగజేస్తుంది.రోగ నిరోధక శక్తి తగ్గి, వీటి గాలిని పీల్చడం మూలంగా పలు రకాల జబ్బుల బారిన పడుతున్నారని వైద్య నిపుణులు సైతం పేర్కొంటున్నారు. వీటిని వీలైనంత త్వరగా తొలగించి వాటి స్థానంలో మానవాళికి, పక్షులకు ఉపయోగపడే మొక్కలను నాటాలని,ఈ దిశగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు

# కులమతాలకతీతంగా మొహర్రం వేడుకలు



స్టేషన్ ఘనపూర్, జులై17,మేజర్ న్యూస్(సూర్య): మొహారం పండుగను పురస్కరించుకు స్టేషన్ ఘనపూర్ మండలం సముద్రాల గ్రామంలో కులమతాలకతీతంగా వేడుకలు బుధవారం ఘనంగానిర్వహించారు. దాతలు స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి,కాంట్రాక్టర్ మనోజ్ రెడ్డి,మార్కెట్ మాజీ చైర్మన్ ఇనుగాల వెంకటేశ్వర రెడ్డి సహకరంతో గ్రామంలో నూతన మసీదు నిర్మాణం చేపట్టి తన ఆధ్వర్యంలో గ్రామస్తులు రాజు, నారాయణ,అబ్దుల్ రజాక్, ఫక్రుద్దీన్, యాదగిరి, కుమార్ ల సహకారంతో గ్రామస్తుల వద్ద చందాలు సేకరించి మసీదు నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని బత్తుల బాలరాజు తెలిపారు.గ్రామంలోకులమత భేదం లేకుండా మొహారం పండుగను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించుకుంటామని మసీదు నిర్మాణానికి సహకరించిన దాతలకు గ్రామస్తులకు బాలరాజు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెంకట నర్సు, ఐలయ్య,కొమురెల్లి,ఖాన్,ఎర్ర యాకుబ్,జాఫర్ ,గౌసుద్దీన్, పెద్దఫకీరు, అబ్బాసాలి,అక్బర్ నరేష్,హరీష్, కుమారస్వామి, వెంకటేష్, యాకయ్య, కిష్టయ్య,రమేష్, అఖిల్,నబి,సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన జంటకు బాలకిషోర్ రెడ్డి కానుక



గీసుగొండ జులై 17 మేజర్ న్యూస్ (సూర్య): చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన నాగారం సోని-సుమంత్ వివాహ కార్యక్రమానికికాంగ్రెస్ నాయకులు, ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి పంపిన కానుకను కాంగ్రెస్ నాయకులు అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా నూతన జంటకు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మాదాసి రాంబాబు, కందికొండ రాజకుమార్,చంద్రయపల్లి మాజీ సర్పంచ్ ఆకుల స్రవంతి రుద్ర ప్రసాద్, సాంబయ్య ,గ్రామపార్టీ అధ్యక్షులు నాగారం రవీందర్,ఎల్లయ్య,పోచయ్య, సూరయ్య ,పల్లికొండ అనిల్,నవీన్, శ్రీను ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఫోటో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో ఫొటోట్రేడ్ ఎక్స్పో పోస్టర్ల ఆవిష్కరణ

భూపాలపల్లి రూరల్ జూలై 17, మేజర్ న్యూస్ సూర్య:తెలంగాణ రాష్ట్ర ఫోటో , వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం , ఫోటో టెక్ ఆధ్వర్యంలో జులై 26, 27, 28 తేదీలలో హైదారాబాద్ ఎల్బీ నగర్ లోని కేబీఆర్ కన్వెన్షన్ హాల్ లో జరిగే ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ లను బుధవారం జయశంకర్ భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఎస్పి సంపత్ రావు మాట్లాడుతూ ఫోటో ఎగ్జిబిషన్ లు ఫోటో గ్రాఫర్లకు నూతన టెక్నాలజీని అందించడంలో తోడ్పడతాయని అన్నారు. రాష్ట్ర సంక్షేమ సంఘం నిర్వహిస్తున్న కుటుంబ భరోసా పథకం ఎంతో అద్భుతమైన కార్యక్రమని కొనియాడారు. జయశంకర్ జిల్లా అధ్యక్షులు ఎండి.రఫీ మాట్లాడుతూ హైదారాబాద్ లో జరిగే ఫోటో ట్రేడ్ ఎక్స్పో కు జిల్లా నుండి అధిక సంఖ్యలో ఫోటో , వీడియో గ్రాఫర్స్ పాల్గొని టెక్నాలజీ పరంగా వస్తున్న మార్పులను తెలు సుకొని ఎక్స్పో ను విజయవంతం చేయాలని ఫోటోగ్రాఫర్లను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ళ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గోపరాజు రాజు, మండల అధ్యక్షులు మాదసి సతీష్ , ప్రధాన కార్యదర్శి కార్కురి సతీష్, ఎండి పాషా, తోట శ్రీనివాస్, రడపాక రమేష్, కొండు మల్లేష్, పూర్ణ చందర్, బోయిన ప్రసాద్, సోనాసింగ్ పాల్గొన్నారు.




## తోటి సహచరుడికి ఆర్థిక సహాయం అందజేసిన ఆర్ఎంపిలు



పరకాల రూరల్ జూలై 17 మేజర్ న్యూస్: నడికూడ మండలం చౌటుపర్తి గ్రామానికి చెందిన బిట్ల సత్యం తండ్రి బిట్ల సాంబయ్య అనారోగ్యం తో బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపీ పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ నడికూడ మండల అధ్యక్షుడు పాశికంటి రమేష్ ఆధ్వర్యంలో వారి స్వగ్రామమైన నడికూడ మండల కేంద్రంలోని నివాసానికి వెళ్లి మిత్రుడిని పరామర్శించి, వారి తండ్రి భౌతిక కాయానికి నివాళులర్పించడం జరిగింది. అనంతరం మండల కమిటీ తరపున రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. పరామర్శించిన వారిలో మండల ప్రధాన కార్యదర్శి బెజ్జంకి రాజేందర్, కోశాధికారి మార్త సురేష్, స్థానిక ఆర్ఎంపీలు తోంబురపు రజనీకాంత్,లోకటి నగేష్, బైరి సుధీర్ కుమార్, అడికిచెర్ల అశోక్, గడల ప్రశాంత్ తదితరులున్నారు.

## ఘనా మాతగా దర్శనమిచ్చిన

# శ్రీ భద్రకాళీ అమ్మవారు

### పన్నెండవ రోజుకు చేరుకున్న శాకంబరీ నవరాత్ర మహోత్సవాలు

హనుమకొండ, జూలై 17, మేజర్ న్యూస్: శ్రీ భద్రకాళి దేవస్థానంలో నిర్వహిస్తున్న శాకంబరీ నవరాత్ర మహోత్సవాలలో భాగంగా అమ్మవారు బుధవారం ఘనా మాతగా భక్తులకు దర్శనం ఇచ్చారు. శాకంబరీ ఉత్సవాలు బుధవారం నాటికి పన్నెండవ రోజుకు చేరుకున్నాయి. జ్యోతిశాస్త్రం ప్రకారం తిథి మండల దేవతా యజనంలో భాగంగా కాళీ క్రమాన్ననుసరించి అమ్మవారి ఉత్సవ మూర్తులతో ఇచ్ఛాశక్తిని ఘనా గాను షోడ శ్రీ క్రమాన్న నుసరించి జ్ఞానశక్తిని నీలపతాకా నిత్యగాను ఆలంకరించి పూజారాధనలు నిర్వహించారు. తొలి ఏకాదశి కావడంతో భక్తులు దేవాలయానికి భారీ సంఖ్యలో తరలి వచ్చి అమ్మ వారిని దర్శించుకున్నారు.









## హిందువులు, ముస్లిం సోదరులు జరుపుకునే మొహర్రం త్యాగాలకు ప్రతీకగా నిలుస్తుంది

### మంత్రి కొండా సురేఖ

### పీర్లను దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ



వరంగల్ టౌన్, జూలై 17, మేజర్ న్యూస్: హిందువులు, ముస్లిం సోదరులు జరుపుకునే మొహర్రం త్యాగాలకు ప్రతీకగా నిలుస్తుం దని అటవీ , పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్ పట్టణంలోని ఎల్బీనగర్ చార్బౌలి ప్రాంతాల్లో భక్తి శ్రద్దలతో నిర్వహించిన మొహర్రం పీర్ల ఊరేగింపు లో బుధవారం మంత్రి కొండా సురేఖ పాల్గొని పీర్లను దర్శించుకొని పూలు, దట్టీలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడారు. మంత్రి కొండా సురేఖ వెంట మేయర్ గుండు సుధారాణి , కార్పొరేటర్ , మత పెద్దలు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో ఘనంగా బీరన్న బోనాలు

### తొలి ఏకాదశిని ఘనంగా జరుపుకున్న గొల్ల, కురుమ, కులస్తులు



కమలాపూర్ జూలై 17 మేజర్ న్యూస్ : కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలోని గొల్ల కురుమ సంఘం తొలి ఏకాదశిని ఘనంగా జరుపుకున్నారు. భీరన్న బోనాలను తమ ఆరాధ్యదైవంగా ఆరాధించే సంఘం సభ్యులు ఈ సందర్భంగా, బీరన్న బోనాలతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామంలో బీరన్న బోనాలు బుధవారం వైభవముగా జరిగాయి. గొల్ల, కురుమ మహిళలు తమ ఇంటి నుండి బోనం (నైవేద్యాలు) తీసుకొని గొల్ల కురుమలు డబ్బు చప్పులు, డోలు వాయిద్యాల మధ్య, శివశక్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, నృత్యకారులతో కలిసి, బీరన్న ఆలయానికి చేరుకున్నారు. బీరన్న దేవతలకు నైవేద్యాలు సమర్పించి,కోరిన కోరికలు నెరవేర్చాలని కోరుకున్నారు. ఈ వేడుకల్లో సంఘం పెద్దలు బండారి శ్రీనివాస్, వీరబోయిన ఐలయ్య, కొనుపుల రామచందర్, మేకల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## బురదమయమైన కాలని రోడ్డును బాగు చేయాలి



### నిరసన వ్యక్తం చేసిన మామిండ్లపెల్లి కాలని వాసులు

చెన్నారావుపేట జూలై 17 (సూర్య మేజర్ న్యూస్): బురదమయమైన కాలని రోడ్డును బాగు చేయాలని మండలంలోని అమీనాబాద్ గ్రామంలోని మామిండ్లపెల్లి కాలనివాసులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్డు మొత్తం బురదమయంగా మారిందని ఈ రోడ్డు గుండా వెళ్లాలంటే నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలని వాసులు ఆందోళన వ్యక్తం చేశారు.

ఇప్పటికైనా బురదమయంగా మారిన రోడ్డును బాగు చేయాలని కాలని వాసులు మేడి రమేష్, మహేందర్, మల్లాడి సాంబరెడ్డి, మల్లాడి వీరా రెడ్డి, ముస్కు రవి, ఐలయ్య, నీల రవికుమార్, బుర్రి సురేందర్, మహిళలు, తదితరులు డిమాండ్ చేశారు.

# కులగణనకు డెడికేషన్ కమిటీని ఏర్పాటు చేయాలి

### ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్



మరిపెడ,జూలై 17,మేజర్ న్యూస్(సూర్య):కుల గణనకు తక్షణమే డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి కులగణన నిర్వహించి బి.సి రిజర్వేషన్లు పెంచాలని గోపా మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ అన్నారు.విధానాలను రూపొందించి మార్గదర్శకాలు విడుదల చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కులగణన చేపట్టడానికి తెలంగాణ రాష్ట్రంలో ఒకటి రెండు నెలల్లోనే మొత్తం గణాంకాలు సేకరించడానికి అవకాశం ఉందని అన్నారు.ఇప్పటికి తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేపట్టడానికి అధునాతన సాంకేతిక విధానం అందుబాటులో ఉందన్నారు.గతంలో 2014 సంవత్సరంలో సమగ్ర కుటుంబ సర్వే ఒక్కరోజు చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వంలోని ఉద్యోగులకు దక్కుతుందని అన్నారు.ఎందరో సమర్థత గల అధికారులు,ఉద్యోగులు సమగ్ర కులగణన చేపట్టడానికి ఎక్కువ సమయం తీసుకోకుండా ఒకటి,రెండు నెలలోనే సంపూర్ణంగా చేసే అవకాశం ఉందని అన్నారు.కర్ణాటకలోయు గాని,ఆంధ్రప్రదేశ్లో గాని కులగణన చేయడానికి ఒకటి రెండు నెలలు పట్టిందని 13 కోట్ల జనాభా గల బీహార్లో సైతం మూడు నెలల సమయం పట్టిందన్నారు.మూడున్నర కోట్ల జనాభా కలిగిన తెలంగాణ రాష్ట్రంలో అతి తక్కువ సమయంలో చేపట్టడానికి చాలా అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు.

# నేడు రైతు రుణమాఫీ సంబరాలు

### రుణమాఫీ అయిన రైతులు హాజరు కావాలి

### మండల వ్యవసాయ అధికారి వెంకన్న

కేసముద్రం, జూలై 17, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం రైతు వేదిక యందు నేడు సాయంత్రం 3.00 గంటలకు రైతులతో పంట రుణమాఫీ సంబరాలు కార్యక్రమం, మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ చేతుల మీదుగా వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించబడునని మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.రుణమాఫీ అయిన రైతు సోదరులు నేడు మధ్యాహ్నం 2.00 గంటల వరకు కేసముద్రం రైతు వేదిక యందు హాజరు కాగలరని మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న కోరారు.

# అమ్మమ్మ తాతయ్య జ్ఞాపకార్థం మొక్కలు నాటిన మనవళ్లు



గీసుగొండ జులై 17 మేజర్ న్యూస్ (సూర్య): నల్లబెల్లి మండలం శంషాబాద్ గ్రామానికి చెందిన కొత్తపెల్లి నరసమ్మ కట్టయ్య జ్ఞాపకార్థంగా వారి వ్యవసాయ క్షేత్రంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెట్లు పెరుగుతూ ఉంటే వాళ్ళను గుర్తు చేసుకుంటూ అవి పెరిగి పెద్దయి నీడనిస్తుందని తెలిపారు.కార్యక్రమంలో శ్రీనాథ్, శ్రీకాంత్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కురుమ సంఘం జెండా ఆవిష్కరణ

గూడూరు జూలై 17 మేజర్ న్యూస్ (సూర్య): తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర కురుమ సంఘం పిలుపు మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో కురుమ సంఘం ఆయా గ్రామ శాఖల అధ్యక్షులు కురుమ సంఘం జెండా ఆవిష్కరణ చేశారు బుధవారం మండల కేంద్రంలోని గొల్ల గూడెం గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు కోరే అనిల్ ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా తెలంగాణ తొలి పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం గ్రామ శాఖ అధ్యక్షులు కోరే అనిల్ కురుమ సంఘం జెండా ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో కుల పెద్దలు మండల కొమురయ్య మంగ చేరాలు చీర అశోక్ మండల ఉపేందర్ కోరే పాపయ్య కుండే కిషన్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మండల వెంకటేశ్వర్లు మంగ కొమురయ్య దూడె మల్లయ్య మండల శ్రీనివాస్ మంగ బీరయ్య మండల కుమారస్వామి మండల రామచంద్రయ్య మండల మల్లేష్ కోరే మల్లయ్య మండల వెంకటేశ్వర్లు దయ్యాల ఉపేందర్ పోతరాజు రవి తరులు పాల్గొన్నారు

# రైతు వేదికలో రుణమాఫీ సంబరాలు

### నేటి నుండి లక్ష లోపు రుణాల మాఫీ ప్రారంభం

### వ్యవసాయ శాఖ అధికారి పోరిక జై సింగ్



తాడ్వాయి జులై 17మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని రైతు వేదికలో రుణమాఫీ సంబరాలను నేడు రైతు వేదికలో జరపనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి పోరిక జై సింగ్ తెలిపారు. నేడు ముఖ్య మంత్రి గారిచే నేరుగా రుణమాఫీ లాంచనంగా ప్రారంభము అనంతరం లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడుతారు.రైతులు ఈ కార్యక్రమాన్ని వీక్షించొచ్చు లేదా వీడియో కాన్ఫరెన్స్ (దృశ్య శ్రవణ మాధ్యమం ) ద్వారా రుణమాఫీ రైతుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేయడం జరుగుతుంది.రుణమాఫీ డబ్బులు విడుదలైన వెంటనే రైతు వేదికల్లో రుణమాఫీ లబ్దిదారులతో సంబరాలు జరుపుకోవాలని ఆయన ఒక్క ప్రకటనలో తెలిపారు.

# కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లక్క విజేందర్



చెన్నారావుపేట జూలై 17 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా చెన్నారావుపేట గ్రామానికి చెందిన లక్క విజేందర్ ను నియమించినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా లక్క విజేందర్ మాట్లాడుతూ తన పైన ఉన్న నమ్మకంతో గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా అవకాశం ఇచ్చిన పెద్దలు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి, మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్లపల్లి నర్సయ్యగౌడ్, మండల కమిటీ నాయకులు, గ్రామ కమిటీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు.

# జర్నలిస్టుల అభ్యున్నతికి కృషి

### టీయూడబ్ల్యూజే (143) ఉమ్మడి వరంగల్ జిల్లా స్క్రీనింగ్ కమిటీ కన్వీనర్ బి ఆర్ లెనిన్, వరంగల్ జిల్లా కన్వీనర్ కక్కర్ల అనిల్ కుమార్ , ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ తుమ్మ శ్రీధర్ రెడ్డి



నర్సంపేట జూలై 17 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా జర్నలిస్టుల సంక్షేమాభివృద్ధి కోసం పాటు పడతామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ 143 కన్వీనర్ బి ఆర్ లెనిన్ వరంగల్ కన్వీనర్ కక్కర్ల అనిల్ కుమార్, కో కన్వీనర్ తుమ్మ శ్రీధర్ రెడ్డిలు అన్నారు. బుధవారం నర్సంపేట మండలంలో నూతనంగా టియూడబ్ల్యూజే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురికి సభ్యత్వ రశీదులను అందజేశారు. ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గం జర్నలిస్టుల సమస్యలను యూనియన్ దృష్టికి పలువురు జర్నలిస్టులు తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు లు ఉగ్గిడి శివుడు,అబ్బు వెంకట్ రెడ్డి ,రడం శ్రీనివాస్ ,కారుపోతుల విజయ్ కుమార్ గౌడ్,గొడిశాల సదానాందం గౌడ్,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్వడ్లకొండ రాజ్ కుమార్ గౌడ్,సొడరాపు మధు,కుమార్ ,అనిల్ సాక్షి సాంబయ్య ,ఆకుల అశోక్ ,రమేష్ ,వీరాచారి ,ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### రైతుపంటలకు మద్దతు ధర ప్రకటించడంలో

# కేంద్ర ప్రభుత్వం విఫలం

### వరికెల కిషన్ రావు



పరకాల రూరల్ జూలై 17 మేజర్ న్యూస్: అన్నదాతలు పండించిన పంటలకు మద్దతు ధరను కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా విఫలమైందని కేంద్ర ప్రభుత్వం తీరును నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి రైతులకు అండగా నిలవాలని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు అన్నారు.ఈ సందర్భంగా కిషన్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్లు గడుస్తున్నా ఏ ఒక రైతుకు కుటుంబం పేరు మీద పదివేల రూపాయలు బ్యాంకు డిపాజిట్ లేక పోయిందని లేకపోవడం రైతుల జీవన స్థితిగతుకు నిదర్శనం అన్నారు.రైతులకు అప్పులు ఇవ్వడంలో బ్యాంకులు విఫలం చెందడంతో రైతుల ప్రైవేటు ఫైనాన్స్ వద్ద అధిక వడ్డీలు అప్పు తీసుకొని పంటలను సాగు చేశారని అన్నారు.స్వామినాథ కమిషన్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేసిన ఎమ్మెస్ ఎం ఎస్ పి ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేయాలన్నారు.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్న రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ మొత్తం 31,000 వేల కోట్ల రూపాయలు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రైతుల తరపున ధన్యవాదాలు తెలిపారు.

# గ్రామాలలో ఘనంగా పీరీల పండుగ



పరకాల రూరల్ జూలై 17 మేజర్ న్యూస్: నడికుడ మండలంలోని చర్లపల్లి నార్లాపూర్.నడికూడ గ్రామాలలో ఆది సోమ బుధ వారాలలో కులమతాలకు అతీతంగా పీర్ల పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించడంజరిగింది బుధవారం మొహరం పండుగ ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దలు ఉః షరీఫ్ , ఫక్రుద్దీన్. అహ్మద్. ఎండి షరీఫ్. దడ సాబ్. అధ్యక్షులు నీలం కుమారస్వామి బండి రాజయ్య వీర స్వామి వెంకటేష్ నార్లాపూర్ నుండి బండ వాసు. శ్రీనివాస్ .రవీందర్ .సాంబయ్య సుధాకర్..సాంబయ్య రెండు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# నేడు శివునిపల్లిలో ఉచిత కంటి పరీక్షల శిబిరం



స్టేషన్ ఘనపూర్, జులై17,మేజర్ న్యూస్(సూర్య): స్టేషన్ ఘనపూర్ మండలం లోని శివునిపల్లి గ్రామంలో తెలంగాణా ఆల్ పెన్షనేర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ అలాగే లయన్స్ క్లబ్ ఆఫ్ శివునిపల్లి ఆధ్వర్యంలో శరత్ మాక్స్ విజన్, హనుమకొండ వారిచేనేటి గురువారం నిర్వహించే ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘము అధ్యక్షుడు ఎండి దస్తగిరి కోరారు. బుధవారం దస్తగిరి మాట్లాడుతూఈ పరీక్షలు తనఇంటి ఆవరణలో ఉదయం తొమ్మిది గంటల నుండి రెండు గంటల వరకు నిర్వహించబడుతాయని అన్నారు. శిబిరంలో కంటిలో దుర్మాంసం పెరిగినవారికి ఉచితముగా హన్మకొండలోని శరత్ కంటి ఆసుపత్రి యందు ఆపరేషన్ చేయబడునని తెలిపారు.కంటి అపరేష చేయించుకునే వారిని స్టేషన్ ఘనపూర్ నుంచి ఆసుపత్రి వారు వారి వాహనములోహన్మకొండకు తీసుకొని వెళ్లి ఆపరేషన్ చేయిస్తారన్నారు. వారిని రెండు రోజులు వారి ఆసుపత్రిలో ఉంచుకొని తగిన మందులు ఇచ్చి తిరిగి వారి వాహనములోనే తీసుకు వస్తారని తెలిపారు. ఆపరేషన్ చేయించుకునే వారు తమ వెంట ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు మరియు రెండు రోజులకు కావలసిన బట్టలు తీసుకొని వెళ్ళవలెనని వివరించారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని వివరాలకు 9133086000,9133900054,9133900098 నెంబర్లను సంప్రదించాలని ఆయన తెలియజేశారు.

## మాల మహానాడు జిల్లా అధ్యక్షునిగా బొల్లం రాంకుమార్



గీసుగొండ జులై 17 మేజర్ న్యూస్ (సూర్య): గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారం గ్రామానికీ చెందిన బొల్లా రాౌకుమార్ ను మాల మహా నాడు వరంగల్ జిల్లా అధ్యక్షునిగా నియమించినట్లు మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పిల్లి సుధాకర్ బుధవారం నియామక పత్రా న్ని అందచేశారు.ఈ సందర్భంగా రాౌ కుమార్ మాట్లాడుతూ మాల జాతి హక్కుల కోసం పాటుపడుతనని, అభ్యున్నతి కృషి చేస్తానన్నారు.నన్ను జిల్లా అధ్యక్షునిగా నియమించటానికి సహకరించిన జాతీయ అధ్యక్షుడు అద్దంకి దయాకర్,ఉపాధ్యక్షులు మన్నె బాబు రావు లకు కృతజ్ఞలు తెలిపారు.

## రుణమాఫీ సంబరాలు: ఏఓ రామకృష్ణ



కాటారం, జూలై 17, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలోనీ రైతు వేదికలో రుణమాఫీ సంబరాలు నిర్వహించినట్లు కాటారం మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ పత్రికా ప్రకటన ద్వారా రైతులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 18 నుండి వ్యవసాయ రైతులకు లక్షలోపు రుణాల మాఫీ ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో సంబరాలు నిర్వహించడం జరుగుతుందని రైతులకు తెలిపారు.18 తేదీన మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేత నేరుగా రుణమాఫీ లాంచనంగా ప్రారంభమై లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడుతారని, మండల కేంద్రంలోని రైతు వేదిక ద్వారా రైతులు ఈ కార్యక్రమాన్ని వీక్షించడానికి వీడియో కాన్ఫరెన్స్ (దృశ్య శ్రవణ మాధ్యమం ) ద్వారా రుణమాఫీ రైతుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేయడం జరుగుతుంది తెలిపారు. రుణమాఫీ డబ్బులు విడుదలైన రోజునే రైతు వేదికల్లో రుణమాఫీ లబ్దిదారులతో సంబరాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ రైతులు, బ్యాంకు ప్రతినిధులు,ప్రజాప్రతినిధులు ఈ సంబరాల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ పత్రిక ప్రకటన ద్వారా రైతులకు తెలియజేశారు

# శాంతినగర్‌లో ప్రాథనిక పాఠశాల ఏర్పాటు చెయ్యాలి



చిట్యాల, జులై 17 మేజర్ న్యూస్: మండలంలోని కైలాపూర్ గ్రామ శివారు శాంతినగర్ లో నివసిస్తున్న పేద కుటుంబాల పిల్లలకు చదువుకోవడానికి ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్, విముక్తి చిరుతల పార్టీ అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్ లు కోరారు. శాంతినగర్ గ్రామానికి చెందిన విద్యార్థులకు పాఠశాల లేక పోవడంతో 5 కిలో మీటర్ల ఉన్న టేకుమట్ల, చిట్యాలకు వెళ్ల లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వాలు మారుతున్న ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చెయ్యలేకపోతున్నారు.అంగన్ వాడి కేంద్రానికి పక్కా భవనం నిర్మించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే స్పందించి అడవిలో బతికే ఆదివాసి ప్ర జల విద్యార్థులకు ఉన్న ప్రధానమైన చదువు సమస్య ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు న్యాయం చెయాలని వారు కోరారు . ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు చేరిపెల్లి విజయ్, పర్లపెల్లి శ్రీకాంత్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం స్వర్గ రథం బహూకరణ




చెన్నారావుపేట జూలై 17 (సూర్య మేజర్ న్యూస్): తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పాపయ్యపేట గ్రామానికి స్వర్గ రథాన్ని బహూకరించారు. బైరి అచ్చిరెడ్డి – కాంతమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు బైరి యాదవరెడ్డి – అరుణ దంపతులు స్వర్గ రథాన్ని అందించారు. ఈ సందర్భంగా బుధవారం పాపయ్య పేట గ్రామ పంచాయితీ సిబ్బందికి స్వర్గ రథం తాళాలను అప్పగించారు. తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గ్రామస్తులు అందరికీ ఉపయోగపడే విధంగా ఉండేందుకు ఈ స్వర్గ రథాన్ని బహుకరించినట్లు బైరి యాదవ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు మొగిలి రమాదేవి కేశవ రెడ్డి, బిళ్ళ ఇంద్రసేనారెడ్డి, చెన్నారావు పేట సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు బుర్ర సుదర్శన్ గౌడ్, బుడిగె శ్రీనివాస్ గౌడ్, మండల రవి, కందాల వెంకటేశ్వర్లు, తాళ్ళ సమ్మయ్య, కంచ ఆశోక్, వాసు, మేడి సాయిలు, రామగోని రవి, ఎర వెంకన్న, గ్రామపంచాయతీ సిబ్బంది ఐలయ్య, శ్రీను, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆడ పిల్లలకు పరిశుభ్రత మరియు ఆరోగ్యం పట్ల జాగ్రత్తల గురించి అవగాహన సదస్సు



వెంకటాపురం నూగూరు జులై 17 సూర్య మేజర్ న్యూస్: ఆడపిల్లలు నెలసరిలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని పరిశుభ్రంగా ఉండాలని మంచి ఆహారాన్ని తీసుకోవాలని తెలియజేశారు . హాస్టల్లో ఉన్నప్పుడు పరిశుభ్రమైన బట్టలు వేసుకోవాలని మీ చుట్టూ ఉన్న పరిసరాలని పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని పరిశుభ్రంగా ఉంటే ఎటువంటి అనారోగ్యాలు రావు ఆరోగ్యంగాఉంటారుఅనియం.యల్ .హెచ్.పి జ్యోతి, పమ డాక్టర్ సోహెల్ అన్నారు వెంకటాపురం చిరుతపల్లి హాస్టల్ లో ఉన్న ఆడ పిల్లలకు పరిశుభ్రత మరియు ఆరోగ్యం పట్ల జాగ్రత్తల గురించి అవగాహన సదస్సు కాఫెడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ సోహెల్ యం.యల్ .హెచ్.పి జ్యోతి, పాల్గొన్నారు. డాక్టర్ సోహెల్ మాట్లాడుతూ హాస్టల్లో ఉన్నప్పుడు పరిశుభ్రమైన బట్టలు వేసుకోవాలని మీ చుట్టూ ఉన్న పరిసరాలని పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని పరిశుభ్రంగా ఉంటే ఎటువంటి అనారోగ్యాలు రావు ఆరోగ్యంగా ఉంటారు అని తెలియజేయడం జరిగింది.యం.యల్ . హెచ్.పి జ్యోతి మాట్లాడుతూ ఆడపిల్లలు 21 . సంవత్సరాలు దాటాకే పెళ్లి చేసుకోవాలని తెలియజేశారు. 21 సంవత్సరాలు నిండకుండా పెళ్లి చేసుకుంటే ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలియచేశారు. మంచిగా చదువుకుని ఉద్యోగం చేసి మీ కుటుంబానికి ఆర్థికంగా అభివృద్ధి చేసుకోవాలని తెలియ చేశారు. ఈ కార్యక్రమానికి కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ వెంకటాపురం కోఆర్డినేటర్ హనుమంతు వాజేడు మండల కోఆర్డినేటర్ కామేష్ యనిమేటర్స్ ప్రశాంత్, నరేష్,ఉష ,పద్మ ఇందిరా పాల్గొన్నారు.

